Awareness Programme on

# "Right to Information Act"

Organised by: National Service Scheme

12th December, 2019

## Report:

The NSS Units of KBN College organised an awareness programme on "Right to Information Act". Chief Guest of the programme Sri Siva Prasad Rao, State President, Aikyavedika informed about the importance of RTI Act. Under the provisions of the Act, any citizen of India may request information from a "public authority" (a body of Government or "instrumentality of State") which is required to reply expeditiously or within thirty days. This Act requests every public authority to computerise their records for wide dissemination, so that the citizens can be accessed to the information formally. Sri E. Vara Prasad, Vice-Principal said that everyone should know the importance of Right to Information Act. With the enactment of this law, several government organizations underwent revolutionary regime. Sri K. Dharmaraju, Member of aikyavedika attended the programme. NSS Programme officers Sri J. Panduranga Rao, Smt. B. Sagarika and Sri D. Pavan Kumar The organised this programme.

Awareness Programme on

# "Right to Information Act"

Organised by: National Service Scheme

12th December, 2019



Speech by Sri. K. Siva Prasada Rao, Aikya vedika



Sri E. Vara Prasad, Vice – Principal addressing the students



Speech by Sri K. Dharma Raju, Member, Aikyavedika



Students participation

# NEWSPAPER CLIPPINGS

## సమాచార హక్కు చట్టం వజ్రాయుధం

విజయవాడ పశ్చిమ, డిసెంబర్ 12: ప్రజలకు సమాచార హక్కు చట్టం వజ్రాయుధం వంటిదని సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కే ప్రసాద్ అన్నారు. సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక, కేబీఎస్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సును కళాశాల ఆవరణలో గురువారం సాయంత్రం నిర్వహించారు. ఈసందర్భంగా కే ప్రసాద్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ద్వారా రాజ్యాంగం ప్రభుత్వ పనితీరుపై సమాచారాన్ని తెలుసుకోవటానికి అవకాశం కల్పిస్తుందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ శాఖల నుంచి ఈ

**రాష్ట్ర అధ్యక్షుడు ప్రసాద్**

చట్టం ద్వారా నిర్ణీత విధానంలో సమాచారాన్ని పొందవచ్చన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఈ వరప్రసాద్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ చట్టం రావటం ద్వారా ప్రభుత్వ పాలనలో చాలా విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. కార్యక్రమంలో సంస్థ జిల్లా అధ్యక్షుడు కే ధర్మరాజు, తదితరులు ప్రసంగించారు. ఎన్ఎస్ఎస్ పీవోలు జే పాండురంగారావు, సాగరిక, తదితరులు పాల్గొన్నారు.

## స.హ. చట్టంపై అవగాహన ఉండాలి

వన్‌టౌన్(విజయవాడ పశ్చిమ): ప్రజలకు సమాచార హక్కు చట్టంపై అవగాహన అవసరమని సమాచార హక్కు ప్రచార ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కే ప్రసాద్ పేర్కొన్నారు. సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక, కేబీఎస్ కళాశాల సంయుక్తంగా అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ప్రసాద్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వ పనితీరుపై సమాచారాన్ని తెలుసుకోవటానికి అవకాశం కల్పిస్తోందన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఈ.వరప్రసాద్ మాట్లాడుతూ సమాచారహక్కు చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో సంస్థ జిల్లా అధ్యక్షులు కే ధర్మరాజు ప్రసంగించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓలు జే పాండురంగారావు, కే సాగరిక పాల్గొన్నారు.

సాక్షి Fri, 13 December 2019
https://epaper.sakshi.com/c/46822071

## సమాచార హక్కు చట్టం వజ్రాయుధం

» సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కె. ప్రసాద్



హాజరైన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న కె. ప్రసాద్

**వన్‌టౌన్, డిసెంబరు 12 :** ప్రజలకు సమాచార హక్కు చట్టం వజ్రాయుధం వంటిదని సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కె. ప్రసాద్ అన్నారు. సమాచారహక్కు ప్రచార ఐక్యవేదిక, కేబీఎస్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో సమాచారహక్కు చట్టంపై అవగాహన సదస్సును ఆ కళాశాల ఆవరణలో గురువారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా కె. ప్రసాద్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం-2005 ద్వారా రాజ్యాంగం ప్రభుత్వ పనితీరుపై సమాచారాన్ని తెలుసుకోవటానికి అవకాశం కల్పిస్తుందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం శాఖల నుంచి ఈ చట్టం ద్వారా నిర్ణీత విధానంలో సమాచారాన్ని పొందవచ్చన్నారు. అవినీతిరహిత పరిపాలనను కొనసాగించేందుకు ఈ చట్టం ప్రజలకు వజ్రాయుధంలా అండగా ఉంటుందన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఈ.వరప్రసాద్ మాట్లాడుతూ సమాచారహక్కు చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ చట్టం రావటం ద్వారా ప్రభుత్వ పాలనలో చాలా విప్లవాత్మకమైన మార్పులు చోటుచేసుకున్నాయన్నారు.

కార్యక్రమంలో సంస్థ జిల్లా అధ్యక్షుడు కె.ధర్మరాజు తదితరులు ప్రసంగించారు. ఎన్ఎస్ఎస్ పీవోలు జె.పాండురంగారావు, సాగరిక పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ABN Fri, 13 December 2019
https://epaper.andhrajyothy.com/c/46818765

## సమాచార హక్కు చట్టం వజ్రాయుధం

**- సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ప్రసాద్**

ప్రజాశక్తి - వన్‌టౌన్

ప్రజలకు సమాచార హక్కు చట్టం వజ్రాయుధం వంటిదని సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు కె. ప్రసాద్ అన్నారు. సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక, కెబిఎస్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సును ఆ కళాశాల ఆవరణలో గురువారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా కె. ప్రసాద్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం-2005 ద్వారా రాజ్యాంగం ప్రభుత్వం పనితీరుపై సమాచారాన్ని తెలుసుకోవటానికి అవకాశం కల్పిస్తుందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం శాఖల నుంచి ఈ చట్టం ద్వారా నిర్ణీత విధానంలో సమాచారాన్ని పొందవచ్చన్నారు. అవినీతి రహిత పరిపాలనను కొనసాగించేందుకు ఈ చట్టం ప్రజలకు వజ్రాయుధంలా అండగా ఉంటుందన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఈ. వరప్రసాద్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ చట్టం రావటం ద్వారా ప్రభుత్వ పాలనలో చాలా విప్లవాత్మకమైన మార్పులు చోటుచేసుకున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ జిల్లా అధ్యక్షులు కె. ధర్మరాజు తదితరులు ప్రసంగించారు. ఎన్ఎస్ఎస్ పీవోలు జె.పాండురంగారావు, సాగరిక తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రసాద్ తదితరులు



అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్న కెబిఎస్ కళాశాల విద్యార్థులు

ప్రజాశక్తి విజయవాడ Fri, 13 December 2019
epaper.prajasakti.com/c/46818840